# క్రీస్తు శాంతికి చిహ్నం

**ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ, న్యూస్ టుడే:** సిద్ధార్థ ప్రభుత్వ వైద్య కళాశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. కళాశాల ఆడిటోరియంలో జరిగిన క్రిస్మస్ వేడుకలకు ముఖ్యఅతిథిగా విక్టరీ బైబిల్ మినిస్ట్రీస్ ఫాదర్ ఉపేంద్ర హాజరై సందేశం ఇచ్చారు. క్రీస్తు శాంతికి చిహ్నమని, ప్రాంతాలు వేరైనా ప్రజలందరూ ఐకమత్యంగా ఉండాలన్నారు. కళాశాలలో విద్యార్థుల మధ్య శాంతియుత వాతావరణం ఉన్నట్లు ప్రిన్సిపల్ వెల్లడించారు. అనంతరం కేక్ కట్‌చేసి విద్యార్థులకు పంచిపెట్టారు. అనంతరం విద్యార్థులు ఆధ్యాత్మిక గీతాలను ఆలపించారు.



పేద విద్యార్థులకు వస్త్రాలు పంపిణీ చేస్తున్న అమీర్‌ఖాన్, ఫాదర్ మందాడి ప్రసాద్

## క్రీస్తు బోధనలు ఆచరిస్తే శాంతి సమాజం

**ఆటోనగర్:** యాపిల్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విజయవాడ కతోలిక డయోసిస్ పొక్రెయిటర్ ఫాదర్ మందాడి ప్రసాద్ క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి సెమీక్రిస్మస్ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు కరుణ, ప్రేమ, దయను, ప్రతి ఒక్కరు ఇతరులకు పంచినప్పుడే శాంతి సమాజం నెలకొల్పవచ్చని అన్నారు. క్రీస్తును ఆదర్శంగా తీసుకొని అందరూ ముందుకు సాగాలన్నారు. ఈ పండుగ అందరి కుటుంబాల్లోను శాంతి సౌభాగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రైవేటు ఎయిడెడ్ స్కూళ్ల కన్వీనర్ ఎ.వి.రంగారావు మాట్లాడుతూ యాపిల్ స్వచ్ఛంద సేవా సంస్థ భవిష్యత్తులో మరిన్ని సేవలు అందించాలని కోరారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన క్రీస్తుజననం, నృత్యరూపకం, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఫోస్టర్ సంస్థ డైరెక్టర్ అమీర్‌ఖాన్ పేద విద్యార్థులకు నూతన వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో యాపిల్ సంస్థ డైరెక్టర్ స్నేహలత, సురేష్, డి.వి.రాజు, శేషు, కిషోర్, చంటి తదితరులు పాల్గొన్నారు.